నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 26 డిసెంబర్ 2024 | పేజీలు 8

## ఇండోర్ బ్యాట్మిటన్ స్టేడియంను సందర్శించిన కొండ్రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మాగుంట లే-అవుట్‌లో నూతనంగా నిర్మించిన ఇండోర్ బ్యాట్మిటన్ స్టేడియంను బుధవారం నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగా రెడ్డి సందర్శించారు. ఇండోర్ బ్యాట్మిటన్ స్టేడియం నిర్వాహకులు దేవళ్ళ రాకేష్.. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇండోర్ బ్యాట్మిటన్ స్టేడియంను చాలా అద్భుతంగా అన్ని వసతులతో నిర్మించారని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి రాకేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఇండోర్ బ్యాట్మిటన్ స్టేడియంలో ఆయన కలియతిరిగారు. ఇండియా స్పోర్ట్స్ ఫ్లోరింగ్ చైర్మన్ మణేంద్ర ఆధ్వర్యంలో ఇండోర్ బ్యాట్మిటన్ స్టేడియం నిర్మాణం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైవీ రెడ్డి పాల్గొన్నారు.

## 12 కేజీల గంజాయి స్వాధీనం

### ఎక్సైజ్ పోలీసులు దాడులు - ఇద్దరు అరెస్టు




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలో ఇటీవల గంజాయి విక్రయాలు ఎక్కువయ్యాయి. వీటిపై నిఘా ఉంచిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు గంజాయిని అరికట్టాలని ఆదేశాలు తెలియజేశారు. ఈ క్రమంలో ఎక్సైజ్ వన్‌టౌన్ సీఐ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా తమిళనాడుకు చెందిన ఎస్ ఏళ్ల వర్షన్, రాహుల్ దావకుమార్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 12 కేజీల గంజాయి, 2 సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ మురళీకృష్ణ తెలిపారు.

### కాకాని సర్టిపై చేస్తే.. మందల శేషయ్య వ్యక్తిత్వం

# అమోఘమైపోతుందా !

### మీడియాతో టీడీపీ నేత సండి రమేష్ యాదవ్

- శేషయ్య గురించి ఆరా తీస్తే.. ఆయన పాపాలన్నీ తెలుస్తాయి
- అన్యాయానికి గురైన మహిళకు అండగా నిలవాల్సిందిపోయి తన ముఠా సభ్యుడిని వెనకేసుకురావడం కాకాని వ్యక్తిత్వానికి నిదర్శనం
- నాపై అక్రమ కేసులు బనాయించినప్పుడు కాకానికి యాదవులు, బీసీలు గుర్తుకు రాలేదా !
- 2019లో వైసీపీ పాలన మొదలైంది బీసీలపై దాడులు, కక్షసాధింపులు, వేధింపులతోనే..



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

మహిళను లైంగికంగా వేధించిన కేసులో అరెస్ట్ అయిన మందల శేషయ్య గురించి కాకాని గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు సండి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శేషయ్య వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని, ఆయన వ్యక్తిత్వం అమోఘమని కాకాని చెప్పడం చూసి వెంకటాచలం ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కాకాణి సర్టిపై చేస్తే శేషయ్య వ్యక్తిత్వం అమోఘం అయిపోతుందా.. అన్నారు. దొంగల -మిగతా 2లో

- సోమిరెడ్డితో రాజకీయ పోరాటం చేయలేక ఐదేళ్లు అమాయకులను అక్రమ కేసులతో వేధించిన కాకాని.. గట్స్ గురించి మాట్లాడటమా !
- గోవర్ధన్ రెడ్డీ.. ఇక గెలిచేది లేదు.. పొడిచేది లేదు.. ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపు !

## అయ్యప్పస్వామి గుడిలో సహస్ర కలశ పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని స్థానిక వేదాయ పాలెం శ్రీ వేదశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస మండల పూజల సందర్భంగా అయ్యప్పస్వామికి ఈ సంవత్సరం సహస్ర కలశాభిషేకం బుధవారం నిర్వహించారు. ఆదివారం మృత్యుంజయ హోమం, సుదర్శన హోమం కేరళ సాంప్రదాయపద్ధంగా తంత్రులు నిర్వహించారు. సోమవారం సహశ్ర కలశాభిషేక క్రతువులు ప్రారంభించి పంచగవ్య నవరత్న నవాభరణ పుణ్యనది తీర్థా లతో కలశాలను -మిగతా 2లో

## గత ప్రభుత్వ తప్పిదాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానం

### మంత్రి పొంగురు నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడే విధంగా చూడాలని ఏసుప్రభువుని కోరుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా నగరంలోని 13వ డివిజన్ పరిధిలోని యనమలవారి దిన్నె ప్రాంతంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి చిన్నారులకు అందించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అనేక పాఠశాలను మూసివేయడం జరిగిందన్నారు. దీని వలన అనేక పేద విద్యార్థులు విద్యకు దూరమవుతారన్నారు. 2014-2019 మధ్య కాలంలో వీఆర్ హైస్కూల్‌లో మిద్దెపైన జూనియర్ కాలేజ్‌ను, మనిసిపాల్ కార్పరేషన్ ఆధ్వరంలో ఏర్పాటు చేసి, అందులో జూనియర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులకు -మిగతా 2లో

# అబైడింగ్ హెూప్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

## హాజరైన జనసేన నాయకులు కిశోర్ గునుకుల




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కొండాయపాలెం గేటు సెంటర్, నెల్లూరు రూరల్‌లో గల అబైడింగ్ హెూప్ చర్చ్‌లో నిర్వాహకులు సర్వోదయ కాలేజ్ రిటైర్డ్ అధ్యాపకులు టైటస్ నిర్మల్ కుమార్ చర్చిలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల కలిసి వారికి, క్రీస్తు ఆరాధకులకు శుభాకాంక్షలు తెలిపారు. పక్కవాడికి మోములో సంతోషాన్ని చూడడానికి సొంత కష్ట, నష్టాలు పడిన పట్టించుకోకుండా ఓర్చుకుని ఎదుటి వారి కోసం కష్టపడ్డాన్ని చూస్తుంటే ప్రతి మనిషి పరోపకారాన్ని చేయాలన్న క్రీస్తు తత్వాన్ని కలరా చూశానన్నారు. తనకు తెలిసి పాతికేళ్ల నుంచి టైటిల్స్ నిర్మల్ కుమార్ ఇస్తూనే ఉన్నారన్నారు. బుక్స్ ఇచ్చారు, సైకిళ్ళు ఇచ్చారు, భోజనం పెట్టారు, ప్రొవిజన్స్ ఇచ్చారు, రోగగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ ఇచ్చారు, మహిళల సాధికారతకు కుట్టు శిక్షణ, ఉచితంగా మిషన్లు ఇప్పించారు.. ఈ క్రమంలో సేవా భావంతో పనిచేసిన వారి సతీమణి దురదృష్టవశాత్తు దూరమైనప్పటికీ కృంగిపోక వారి సేవలను అందేవిధంగా కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. పేదలకు కనీస అవసరాలైన నీరు, రోడ్లు, ఇల్లు కోసం కూటమి ప్రభుత్వం చాలా గట్టిగా ప్రయత్నిస్తుందని, వ్యాధి బారిన పడినప్పుడు గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, వైద్య చికిత్స కోసం డోలీలలో తీసుకుపోవడాన్ని తట్టుకోలేక దారులు వేయించి వారి జీవన ప్రమాణాలు మారుస్తున్నారన్నారు. రక్షణ లేకపోయినా గిరిజన తండాలకి వెళ్లి వారి కష్టాలను తెలుసుకొని పేదల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. జిల్లా పర్యవేక్షకులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ పేదలకు వీలైనంత త్వరగా ఇల్లు ఇప్పించే ప్రయత్నంలో ఉన్నారన్నారు. పేదలకు కనీస అవసరాలు తీర్చేందుకు ప్రజలకు అండగా జనసేన పార్టీ నిలబడుతుందని పేర్కొన్నారు.

## కిశోర్ గునుకులను కలిసిన కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక గోమతినగర్‌లోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకులని మర్యాదపూర్వకంగా కలిశారు. జన రంజకమైన పాలన సాగిస్తున్న పవన్ కళ్యాణ్‌కు, జనసేన పార్టీకి తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, ఎటువంటి సహకారం కావాలన్నా బేషరతుగా మద్దతు తెలుపుతూ తమ సమస్యలు ఏమైనా ఉంటే జనసేన పార్టీ దృష్టికి తీసుకువస్తామని తెలియజేశారు. ఏపీ కాట్వా సభ్యులు జనసేన పార్టీ జిల్లా కార్యాలయానికి రావడం నిజంగా సంతోషకరమని, ప్రజల శ్రేయస్సు కోసం.. పవన్ కళ్యాణ్ ఉన్నత ఆశయాల కోసం అందరం కలిసి మెలిసి పనిచేస్తామన్నారు. జనసేన పార్టీ అంటే అభిమానం ఉన్న ఎవరైనా కూడా పార్టీ కార్యాలయానికి రావచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ కాట్వా సభ్యులు డాక్టర్ గునుకుల శివ, అమ్మిశెట్టి హాజరతయ్య, కత్తి శ్రీనివాసులు, శశిధర్, కొండేటి వెంకటేశ్వర్లు, అంకారావు, మాలకొండయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకాని సర్టిపై చేస్తే.. మందల శేషయ్య వ్యక్తిత్వం అమోఘమైపోతుందా !

*(మొదటి పేజీ తరువాయి)*

ముఠా నాయకుడు తన అనుచరులను మంచోళ్లను చెప్పక దొంగలని ఒప్పుకుంటాడా.. గోవర్ధన్ రెడ్డి వీధుల్లోకి వచ్చి శేషయ్య మంచోడని గుండెలు బాదుకున్నంత మాత్రానా ఆయన మంచోడైపోతాడా అని ప్రశ్నించారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలికి అండగా నిలవాల్సిందిపోయి నిందితుడికి వత్తాసు పలకడాన్ని సర్వేపల్లి ప్రజలు చీదరించుకుంటున్నారని, కాకానికి చిత్తశుద్ధి ఉంటే బాధిత మహిళను పలకరించిన తర్వాత మాట్లాడాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన ఒక మహిళ ఏ స్థాయిలో వేధింపులకు గురై ఉంటే పోలీసులను ఆశ్రయించి గోడు వెల్లబోసుకుందోనని సామాన్యుడు కూడా ఆలోచిస్తున్నాడన్నారు. కాకాని మాత్రం అవేమి పట్టించుకోకుండా తన దొంగల ముఠాలోని సభ్యుడిని వెనకేసుకు రావడం దుర్మార్గం అన్నారు. శేషయ్య చేసిన పాపాలు, అమాయకులను గురి చేసిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావన్నారు. అబద్ధాలను కాకాణి గోవర్ధన్ రెడ్డి తన పేటెంట్‌గా మార్చుకున్నాడన్నారు. మందల శేషయ్య చేసిన పాపాలే ఆయన్ని ఈరోజు శాపాలై వెంటాడుతున్నాయన్నారు. ఇప్పుడేమో యాదవ సామాజికవర్గం వేధింపులకు గురవుతోందని కాకాని అంటున్నాడని, 2019 జూన్‌లో సర్వేపల్లి గడ్డపై వైసీపీ పాలన మొదలైందే బీసీలపై వేధింపులు, కక్షసాధింపులతోనే అన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నాపై గతంలో మూడు అక్రమ కేసులు బనాయించినప్పుడు యాదవులు గుర్తుకు రాలేదా.. ఆ రోజు కాకాని బుద్ధి ఏమైందని ప్రశ్నించారు. కాకాని మీద, ఆయన అనుచరులపై లెక్కలేనన్ని కేసులున్నా.. రౌడీషీట్లు లేవన్నారు. నా మీద మూడు అక్రమ కేసులు బనాయించి రౌడీషీటు ఓపెన్ చేసినప్పుడు కాకానికి యాదవుల ప్రయోజనాలు గుర్తుకు రాలేదా అన్నారు. గతంలో పోలీసులను అడ్డుపెట్టుకుని వెంకటాచలం మండలంలో కాకాని, ఆయన అనుచరులు చేసిన అవినీతి, అక్రమాలు, దందాలకు లెక్కేలేదన్నారు. వెంకటాచలంలో ప్రజల మధ్యకు వెళ్లి ఆరా తీస్తే శేషయ్య చేసిన పాపాలన్నీ తెలుస్తాయన్నారు. ఈరోజు ఒక మహిళ ధైర్యంగా బయటకు వచ్చిన తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయించారు.. కానీ బయటకు రాని వారెందరో ఉన్నారన్నారు. ఏదేని కష్టం, సమస్య వచ్చి శేషయ్యను ఆశ్రయిస్తే లైంగికంగా ఎలా వేధించాడో బాధిత మహిళలను అడిగితే చెబుతారన్నారు. వెంకటాచలం పంచాయతీలోనే కాదు మండల పరిధిలో ఎక్కడ విచారించినా శేషయ్య వ్యక్తిత్వం ఏంటో తెలుస్తుందన్నారు. ఇప్పుడు గుండెలు బాదుకుని మాట్లాడుతున్న గోవర్ధన్ రెడ్డితో పాటు ఆయన శిష్యుడు శేషయ్య అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేసిన బాధితులు ఎందరో ఉన్నారన్నారు. బీసీ వర్గానికే చెందిన యనమల రాజేంద్ర వైసీపీని వీడి టీడీపీలో చేరాడని అక్రమ కేసులు బనాయించి 50 రోజులు జైలులో పెట్టించారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో ముగ్గురు అమాయకులను బలి తీసుకున్న ఎస్ఐ కరిముల్లాపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి వత్తాసు పలికిన కాకాని.. నేడు పోలీసు అధికారులను బెదిరించడం విచిత్రంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని అండ్ బ్యాచ్ చేసిన అవినీతి, అక్రమాలకు అంతే లేదన్నారు. అప్పట్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో రాజకీయంగా పోరాడే దమ్ము, ధైర్యం లేక అమాయకులైన కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్న కాకానికి.. గట్స్ గురించి మాట్లాడటం చూస్తే నవ్వొస్తోందన్నారు. కాకాని ఇక గెలిచేది లేదు.. పొడిచేదీ లేదు.. ఇకనైనా ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం మానుకోవాలని హితవు పలికారు.

## అయ్యప్పస్వామి గుడిలో సహస్ర కలశ పూజ



*(మొదటి పేజీ తరువాయి)*

పవిత్ర తీర్థాలతో ఆవాహన చేసి మంగళవారం సహస్ర కలశపూజ బ్రహ్మ కలశపూజ కేరళ తంత్రి హరి నంబూరు ఆధ్వర్యంలోని రుత్వికులు నిర్వహించారు. బుధవారం బ్రహ్మ కలశ ప్రాకారోత్సవ ఉత్సవాల నిర్వహించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్తయ్య, కత్తి మోహన్‌రావు, కేజీ శంకర్, పావల్ల ప్రసాదు, గంటా రమణయ్య నాయుడు, ప్రమీలమ్మ దంపతులు, గడ్డం విజయకుమార్, కార్యక్రమ సహకారులు, భక్తులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ తప్పిదాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానం



*(మొదటి పేజీ తరువాయి)*

రెసిడెన్షియల్ హస్టల్ పెట్టామన్నారు. దాదాపు 300 మంది విద్యార్థులకు ఉచితంగా ఐఐటీ కోచింగ్ ఇచ్చామని, ఎంతో మంది విద్యార్థుల ర్యాంకు సాధించారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరిగి కోలుకున్న తరువాత సంక్షేమ కార్యక్రమాలు మరింతగా చేస్తామన్నారు.

## వేలూరు కేశవ చౌదరిని కలిసిన చేజర్ల టీడీపీ నాయకులు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, 24ఎల్ చైర్మన్ ఉడత హాజరతయ్య, కొట్టాలు గ్రామానికి చెందిన శ్రీధర్ నాయుడు, కేశవ చౌదరిలను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## టెన్నిస్‌బాల్ క్రీడాకారుడికి అభినందనలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ టెన్నిస్‌బాల్ క్రికెట్ క్రీడా టోర్నమెంట్‌కు ఎంపికైన ఆశీర్వాదంను ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. నేపాల్లో జరగబోయే అంతర్జాతీయ టెన్నిస్‌బాల్ క్రికెట్ క్రీడా టోర్నమెంట్‌కు ఎంపికైన ఆశీర్వాదం అభినందిస్తూ.. దేశానికి మంచిపేరు తీసుకురావాలని, క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి సూచించారు.

# క్రిస్మస్ కానుకలు పంపిణీ ఎమ్మెల్యే కాకర్ల



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం లోని వివిధ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కాకర్ల చారిట్రబుల్ ట్రస్ట్ చే జలదంకి మండలంలోని 17 పంచాయతీ చర్చ్‌లలోని క్రైస్తవ సోదర, సోదరీలకు స్వీట్ బాక్సులు లను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ యువనేత మునగాల తిరుమల రెడ్డి, ఐటీడీపీ రఘు ఏగూరి ఆధ్వర్యంలో జలదంకి మండలంలో ఈ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు బోధనలను అనుసరించి ప్రేమ, శాంతి, సామరస్యాలతో కూడిన సమాజాన్ని నిర్మించాలని కోరారు. క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లపై ఏసుప్రభు కరుణ కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చేవూరు జనార్దన్ రెడ్డి, గంట అశోక్, వెంకటేశ్వర్‌రెడ్డి, బాబుల్ రెడ్డి, వెంకట రామిరెడ్డి, మదన్, అశోక్, వడ్డె హరి, ఒంగోలు మదన్, జనసేన నాయకులు రామ్ చైతన్య, రామ్మూర్తి, బిజెపి నాయకులు ముడి డీ కిషోర్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారున్ని అభినందించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నేపాల్లో జరగబోయే అంతర్జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడా టోర్నమెంట్‌కు ఎంపికైన క్రీడాకారుడు ఆయన్ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆశీర్వాదంతో అభినందనలు తెలియజేశారు. దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా క్రీడల్లో రాణించాలని సూచించారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ 14వ వార్డు, 134 బూత్ నందు టీడీపీ సభ్యత్వం కార్యక్రమం ముఖ్యమంత్రి సూచన మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ తోడేటి వెంకటయ్య యాదవ్ 14వ వార్డ్ ఇన్‌చార్జ్ మల్లికార్జున సభ్యత్వం కోఆర్డినేటర్ ఖదీర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెంచలయ్య, జయరామయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** క్రైస్తవులు అత్యంత పవిత్రంగా ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు బుధవారం తెల్లవారుజాము నుంచే ప్రారంభమయ్యాయి. బాలయేసు జననాన్ని స్వాగతిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని చర్చిలు వివిధ అలంకారణాలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో నూతన శోభను సంతరించుకున్నాయి. క్రైస్తవులు చర్చిల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని క్రిస్టియన్‌పేటలో ఉన్న సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి, సెంట్రల్ తెలుగు బాప్టిస్టు చర్చి, సియోను ప్రార్థన మందిరం, రోమన్ క్యాథలిక్ చర్చి, సెయింట్ థెరిస్సా చైల్డ్ జోసఫ్, సెయింట్ మేరీస్ చర్చిలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. పట్టణంలోని పలు చర్చిలలో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ ను వేడుకగా జరుపుకున్నారు. క్రైస్తవులు 9 గంటలకే చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఏసుక్రీస్తు పాపులను రక్షించేందుకే జన్మించారని, ఆయన తెలిపిన శాంతివచనాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని అన్నారు.. చర్చిలో క్రిస్మస్ కేకును పంచిపెట్టారు. చిన్నారులకు బహుమతులు అందచేశారు. మహిళలు ప్రార్థనా మందిరాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని మహిమలూరు, బి. చిరువెళ్ల, చెర్లోయాడవల్లి, వెన్నవాడ, వాసిలి, తదితర గ్రామాల్లో కూడా చర్చిలలో క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు.

## 27న విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ శాఖ ఓసి విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ వారి డైరీ–2025 మరియు క్యాలెండర్ ఆవిష్కరణ ఈనెల 27వ తారీఖున నెల్లూరులోని చెరుకుపల్లి పిచ్చిరెడ్డి (సీపీఆర్) కళ్యాణ మండపం, అన్నమయ్య సర్కిల్ రోడ్డు, మాగుంట లే ఔట్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఓసీ సంఘం రీజనల్ సెక్రటరీ బి.శ్రీనివాసులు, జిల్లా ప్రెసిడెంట్ పి.మునిశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల ఓసి విద్యుత్ ఉద్యోగులు, జిల్లాలోని వివిధ ట్రేడ్ యూనియన్ మరియు అసోసియేషన్ నాయకులు పాల్గొంటారని, జిల్లాలోని ఓ.సి. విద్యుత్ సంఘము ఉద్యోగస్తులు అందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నేనున్నాను.. ధైర్యంగా ఉండండి : మాజీ మంత్రి కాకాణి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం, మాజీ జెడ్పిటిసి సభ్యుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మండల వెంకట శేషయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. వెంకట శేషయ్యపై అక్రమ కేసు బనాయించి



జైలుకు పంపారని, వెంకట శేషయ్యని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వాళ్ళు పదింతలు బాధపడేలా చేస్తానని తెలియజేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన శేషయ్యను ఎదుర్కొనే దమ్ము సోమిరెడ్డికి లేక జైలుకు పంపాడని, సోమిరెడ్డి లాంటి నీచుడు రాజకీయాలకు అనర్హుడు.. సోమిరెడ్డి పాపాల పండే రోజు దగ్గరలోనే ఉందన్నారు. సోమిరెడ్డి లాంటి పనికిమాలిన వాడు పాల్పడే లైంగిక చర్యలను శేషయ్య మీద మోపడం దుర్మార్గమని, సోమిరెడ్డి ఎంతో మంది మహిళలను ప్రలోభ పెట్టి వాడుకొని వదిలేసినట్లే, ఇతరులు కూడా అలాగే చేస్తారని భ్రమలో కేసులు బనాయిస్తున్నాడన్నారు. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే పోలీసులు లేకుండా గ్రామాల్లో పర్యటిస్తే, మా తడాఖా చూపిస్తామన్నారు. సోమిరెడ్డి లాంటి అదురోడు, పిరికిపంద, పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసేవాడు నా ప్రత్యర్థి అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉందని, సోమిరెడ్డి నీతిమాలిన బ్రతుకంతా శ్రీనివాస మహల్ సెంటర్లో కథలు, కథలుగా చెబుతారన్నారు. సోమిరెడ్డి బతుకు అంతా అవినీతి అక్రమాలమయం తప్ప, వెతికినా, మచ్చుకైనా మంచి కనిపించదని, వెంకటాచలం పోలీస్ స్టేషన్ అవినీతిమయమైందని, సోమిరెడ్డి అండదండలతో సీఐ సుబ్బారావు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. హైవే మీద వెళుతున్న లారీలను ఆపి లంచాలు వసూలు చేస్తున్నాడు.. ఉన్నత



అధికారులకు ఫిర్యాదు చేసినా.. ప్రయోజనం లేదన్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి సీజర్‌లో, రాకుండా సంతకం పెట్టి తప్పు చేశాడు. శేషయ్య కేసులో పోలీసు, రెవిన్యూ సిబ్బంది పాల్పడిన అనేక ఉల్లంఘనలను గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించి, బాధ్యులైన వారిపై ఖచ్చితంగా చర్యలు చేపట్టే విధంగా ప్రయత్నిస్తామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే.. రాజకీయ నాయకులకు తొత్తులుగా మారిన అధికారులను కేవలం సస్పెండ్ చేసి బదిలీ చేయడం కాకుండా, డిస్మిస్ చేయిస్తామన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్ పార్కు సమీపంలో నిర్వహించిన క్రిస్మస్ మహోత్సవ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభువైన ఏసు క్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా వెంగల్ రావు నగర్ పార్కు సమీపంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ఆ ప్రాంతంలోని పేద ప్రజలకు మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యతో కలిసి వస్త్రాలను ఆయన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ లోక రక్షకుడైన ఏసుప్రభువు శాంతి, కరుణ, ప్రేమ, సమాధానాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రతి ఒక్కరు క్రీస్తు యేసు చూపించిన మంచి మార్గాలలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నరసింహులు గౌడ్, స్వర్ణ ప్రసాద్, కార్యా నవీన్, దార్ల రమేష్, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, మురళీకృష్ణరాజు, బెల్లంకొండ వెంకయ్య, అల్లాబక్షు, ముత్తంగి రామయ్య, మాలమహానాడు నెల్లూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షులు బల్లి వెంకయ్య, జాన్ పీటర్, కట్టేటి మోహన్ కృష్ణ, 32, 33వ డివిజన్స్ ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ సమావేశం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో గల ముత్తుకూరు రోడ్డులో ఉన్న హెూటల్ రాధా గెస్టిన్‌లో బుధవారం ఉదయం 11గంటలకు జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లాలో ఉండే 24 బీసీ కులాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ బుధవరపు బాలాజీ అధ్యక్షత వహించారు. ప్రధాన అజెండా గురించి రాష్ట్ర అధికార ప్రతినిది జిల్లా అబ్జర్వర్ ధరణికోట లక్ష్మీనారాయణ నెల్లూరు పార్లమెంటు పరిధిలో గల 7 నియోజకవర్గాల కమిటీలను ప్రతి యొక్క బిసి కులాల నుండి ఒక్కొక్క కన్వీనర్ను ఎన్నుకొని నియోజకవర్గ కమిటీలను పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. నియోజకవర్గ కమిటీలు వారు మండల కమిటీలను గ్రామ కమిటీలను అన్ని కులాలను కలుపుకొని కమిటీ బాడీలు వేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ రాష్ట్ర కోకన్వీనర్ భాస్కర్ గౌడ్ బిసి నాయకులు వెంకట్రావు, సోదరి దుర్గంపాటి పద్మజా, జిల్లా విశ్రాంత న్యాయమూర్తి సంజీవయ్య, ఇరగరాజు శ్రీనివాసరావు, సోమ గోపాల్ నేత మన్నెం రాము గౌడ్ నల్లబోతుల వెంకటేశ్వర్లు, అల్లం రమణయ్య ఆచారి, మహమ్మద్ రఫీ, బీసీ కులాల ప్రతినిధులు అందరూ బీసీ కుల గణన ఉద్యమానికి మద్దతు ఇస్తామని ముక్తకంఠంతో జేజేలు పలికారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణ శివారు ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ ఎన్.వెంకటరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డితో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ శ్రీధర్ పర్యవేక్షణలో ఉదయగిరి సర్కిల్ పరిధిలో గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయగిరి-సీతారామ పురం మార్గంలోని 167-బీజీ జాతీయ రహదారి సమీపంలో వరికుంటపాడు మండలం జి.కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముప్పే చినకొండయ్య దగ్గర ఉదయగిరి పట్టణం స్టేట్

### 230 గ్రాముల గంజాయి స్వాధీనం

పేటకు చెందిన దాసరి సుధాకర్ కొనుగోలు చేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకొన్నామన్నారు. వారి వద్ద నుంచి 230 గ్రాముల గంజాయితోపాటు రూ.1500ల నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నామన్నారు. విచారణలో భైరవకోన సాధువుల దగ్గర గంజాయి తెచ్చుకొన్నట్లు తేలిందన్నారు. శ్రీశైలం. విశాఖపట్నంల నుంచి వచ్చే సాదు వుల వద్ద ఇక్కడున్న గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. గంజాయి విక్రయాలపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే సర్కిల్ పరిధిలో గంజాయి సేవించి పలువుర్ని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎమ్మార్వో కాలనీ జీసస్ ప్రార్థన మందిరంలో..

# క్రిస్మస్ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎమ్మార్వో కాలనీలోని జీసస్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పోల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవుడిని అనుసరిస్తే అహంకారం నుంచి బయటపడతామని అన్ని మత గ్రంథాలు తెలుతున్నాయని, క్రీస్తు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని, ఆ కరుణామయి ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కష్టంలోనే విజ్ఞానం వికసిస్తుందన్న సందేశాన్ని ఇచ్చి క్రీస్తు అందరినీ సన్మార్గం వైపు నడిపించాలని ఆయన కోరారు.కాగా ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేసి నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, వైసిపి మండల నాయకులు, క్రైస్తవ సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ సభ్యుడు మృతికి నివాళి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీనియర్ సభ్యుడు కామ్రేడ్ బాణాల వెంకటేశ్వర్లు హఠాత్తుగా గుండె పోటుతో మరణించారు. నవాబుపేట ప్రాంతంలోని బంగ్లా తోటలో బుధవారం వారి స్వగృహం వద్ద అంత్యక్రియలు సందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం.మోహన్ రావు, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. బాణాల వెంకటేశ్వర్లు మృతదేహంపై అరుణ పతాకాన్ని కప్పి జోహార్లు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగేశ్వరరావు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్,షేక్ జాఫర్, ఆవాజ్ నగర కార్యదర్శి షేక్. రియాజ్, శాఖా కార్యదర్శులు షేక్ రవుఫ్, ఎం.శ్రీనివాసులు, ఎం.అశోక్ స్థానిక నాయకులు సలాం, రవుఫ్, చిరంజీవి, సురేంద్ర తదితరులు వున్నారు.

## గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృతి



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం దోబగుంట గ్రామంలో టీడీపీ కార్యకర్త చవలముడి బ్రహ్మయ్య అనే వ్యక్తి గుండెపోటుతో మరణించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి పిచ్చపాటి చలపతి రెడ్డి ఆధ్వర్యంలో 5000 రూపాయలు మట్టి ఖర్చులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొట్ట నాగరాజు, బొట్టా కృష్ణయ్య ఉనం శ్రీనివాసులు, కొప్పర్తిహజరత్ రెడ్డి, పల్లా సుబ్బారెడ్డి, కొప్పర్తి మాలకొండయ్య, సాధనాల కొండప నాయుడు, పోలిమెరి కొండయ్య నల్లపునేని మనోహర్ టీడీపీ నాయకులు పాల్గొని కుటుంబానికి భరోసాని ఇచ్చి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు

- జాన్ జాకబ్ లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ పాల్ మహేంద్ర
- చర్చిలకు కేకులు పంపిణీ చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి
- పొదలకూరు పట్టణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు
- బొద్దులూరి మల్లిఖార్జున్ నాయుడు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలోని క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామునే పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు చర్చిలకు పెద్ద ఎత్తున వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా క్రిస్టియన్లు అందరూ చర్చిలకు చేరుకున్నారు. దీంతో ప్రత్యేక పార్థనలు చేస్తున్న పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు, గొప్పతనాన్ని భక్తులకు వివరిస్తున్నారు. అయితే పట్టణంలోని మెయిన్ రోడ్డుపై గల ప్రముఖమైన జాన్ జాకబ్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ పాల్ మహేంద్రతో కలిసి టిడిపి పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, దార్ల ఆశీర్వాదం, స్టాన్లీ ప్రసాద్, బక్కయ్య నాయుడు, బోగోలు భాస్కర్ రెడ్డి, తల్లిక ప్రసాద్, ఐడీ ప్రసాద్, కృష్ణ, ప్రత్యేక ప్రార్థనలు జరిపి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో పాటు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, నియోజకవర్గంలో అన్నదాతలు, ప్రజల సుభిక్షంగా ఉండాలని వారు ప్రార్థనలు చేపట్టారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు. మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ.. మండలంలోని జాన్ జాకప్ చర్చులో గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రత్యేక ప్రార్థనలు జరిపి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అఖండ విజయం సాధించిన సంగతి గుర్తు చేశారు. అలాగే ఆయన చర్చలకు కేక్ పంపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండగ దినమని అన్నారు. ప్రేమ మార్గంలో ఎవ్వరి మనస్సునైనా జయించవచ్చని తన జీవితం ద్వారా జీసస్ నిరూపించారని కొనియాడారు. క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే అందరి ముందున్న కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు భక్తులు పాల్గొన్నారు.

# ఆర్‌సీఎం చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు

- ఏసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు జరిపిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎంతో ప్రఖ్యాత గాంచిన నెల్లూరు సంతపేట సెంట్ జోసెఫ్ చర్చ్‌లో మంగళవారం రాత్రి జరిగిన ప్రత్యేక క్రిస్మస్ వేడుకలకు నగర నలుమూలల నుంచి తరలి వచ్చిన వైసీపీ నాయకులతో కలిసి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఏసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరికి మెండుగా ఉండి వారు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బిషప్ ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారి వాజపేయి జయంతి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని ఆటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడ కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దేశానికి అందించిన సేవలను కొనియాడారు. వాజ్‌పేయి జయంతి వేడుకలను కేంద్ర ప్రభుత్వం సూపరిపాలన దివస్‌గా జరుపు కోవడం శుభపరిణామం అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల రోశయ్యయాదవ్, చల్లా సుబ్బరత్నం, దుర్గయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అదాని పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని వరల్డ్ స్కూల్ క్రిస్మస్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా మిశ్ర మాట్లాడారు. విద్యార్థులలో కుల మత రహిత భక్తి భావం కలగాలి అని, సమైక్య భావనతో విద్యార్థులు మెలగాలని పాఠశాలలో ప్రతి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుతామని తెలియజేస్తూ విద్యార్థులు పాఠశాల వేదికపై నృత్యాలు, నాటికలు అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. విద్యార్థులు పండుగ సందర్భంగా సేవా కార్యక్రమంలో భాగంగా పేదలకు నిత్యావసర వస్తువులు పాఠశాలకు తెచ్చి ఇచ్చారని ఈ వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం జనహిత వాత్సల్య అనాథ శరణాలయం వారికి అందించడం జరిగింది. అదాని సైనిక్ ఆరవ తరగతి విద్యార్థులు పాఠశాల విద్యార్థి బృందం తరపున నాయకత్వం వహించి, సేకరించారు అని తెలియజేశారు. ఈ విధంగా చేయడం ద్వారా విద్యార్థులలో సేవాభావం పెరుగుతుందని తెలియజేశారు. భక్తి భావంతో చేసే సేవ కార్యక్రమాలు విద్యార్థులలో సరైన సమైక్యతాభావనను కలుగచేస్తాయని వారి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి విద్యార్థులకు స్వీట్స్ పంచారు. ప్రధానోపాధ్యాయురాలు అయిన శోభా మిశ్రా క్రిస్మస్ కేక్‌ని కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ప్రతి ఒక్కరికి దేశ సమైక్యత భావనను తెలియజేయడంలో వారి పాత్రని కొనియాడారు. పాఠశాల కో ఆర్డినేటర్స్ ఉష, సుమన్, దేవకీ లు, అడ్మిన్ బృందం పాల్గొని విద్యార్థులకు తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ సహోపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# 137 ఫుల్ బాటిళ్ల కర్ణాటక మద్యం పట్టివేత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద 37 ఫుల్ బాటిళ్ల కర్ణాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ లక్ష్మణస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ తరుణంలో బెంగుళూరు నుంచి ప్రకాశం జిల్లా కనిగిరికి వెళుతున్న ఎస్ఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సును తనిఖీలు నిర్వహించామ న్నారు. అందులో కర్ణాటక రాష్ట్రం మిలిటరీకి చెందిన 15 బాటిళ్ల 100 పైపర్స్, 22 బాటిళ్ల బ్లాక్ అండ్ వైట్ ఫుల్ బా టిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొన్నామన్నారు. అలాగే మద్యాన్ని తరలిస్తున్న సీఎస్ పురం మండలం జంగాలవారిపల్లి గ్రామానికి చెందిన బత్తులపల్లి శ్రీనివాసులరెడ్డిని అదుపులోకి తీసుకొన్నామన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ పోలయ్య, సిబ్బంది రంగయ్య, సుధాకర్, మల్లికార్జున, కేబీఎన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** క్రిస్టమస్ వేడుకలను వరికుంటపాడు హెూలీ మినిస్ట్రీస్ ప్రార్ధన మందిరంలో రెవరెండ్ పాస్టర్ టి.ప్రేమానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు పంచాయతీ పరిధిలోని వివిధ ప్రార్ధన మందిరాలకు నాయకులు పొద మాధవరావు, అంద్రా శివరామిరెడ్డి, లింగం మాల కొండయ్య, ఆవుల అరుణ, షేక్. పీరయ్య, అల్లూరి రామరాజు, కొండిపోగు అనిల్ పాల్గొని మిఠాయిలు పంపిణీ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ టిప్ ప్రేమానందం మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి ప్రపంచ మానవాళికి తన ప్రేమను త్యాగం చేసిన గొప్ప ప్రేమామయుడు ఏసుక్రీస్తు అని అన్నారు. ఏసుక్రీస్తు ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యంఅన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థించారు.ఈ ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బీజేపీ గిరిజన మోర్చ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చచ్చాల ప్రసాద్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలు నెల్లూరు నగరంలోని వేంకటేశ్వర పురం గాంధీ గిరిజన కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాసులు, బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20 కుటుంబాల చల్లా యానాదులకు ఎన్‌సీ పెంచలయ్య, మారు బోయిన శ్రీనివాసులు, అందించిన ఆర్థిక సహా యంతో పురుషులకు దుప్పట్లు, స్త్రీలకు చీరలు అందించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న బీజేపీ నేతలు అటల్ బిహారీ వాజపేయి నేతృత్వం లో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు గిరిజనులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధర్మాసనం వెంకటేష్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయుడు, మహిళా మోర్చ గంటా విజయశ్రీ, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి దాసరి శరవన్ ముద్దు భాస్కర్ వెలుపుల సుబ్బారావు, గంగపత్నం శ్రీనివాసులు, ముని సురేష్, రవి, సాయి, శ్రీను, మల్లి, మైనారిటీ మోర్చ భాషా భాయ్, 11వ నంబర్ బూత్ కమిటీ అధ్యక్షులు జువ్వలపటి ఆకాష్, చిన్న గిరిజనులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ ప్రార్ధనల్లో డాక్టర్ పొంగూరు షరణి

- 10వ డివిజన్ లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు
- చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ షరణి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా నెల్లూరు నగరం.. 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్‌పేట మెయిన్ రోడ్డులోని రామ్ నగర్‌లలో ఉన్న చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ షరణి పొంగూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ షరణికి స్థానిక క్రైస్తవ సోదరులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. బిషప్, పాస్టర్ల నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా బిషప్, పాస్టర్లు.. బాల ఏసు ప్రతిమను చర్చి ఆవరణంలో ప్రదర్శిస్తూ.. ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ షరణి కూడా చర్చిలో ప్రార్థనలు చేశారు. అనం తరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు...ఈ రోజు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రిస్మస్ పండుగను ప్రతీ ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఏసు ప్రభువు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు తిరుమల నాయుడు, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# రామాయపట్నం వద్ద చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటు?



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా రామాయపట్నం వద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ 95వేల కోట్లతో చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం పట్ల దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఈ కర్మాగారం ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు, ప్రత్యక్షంగాను, పరోక్షంగా పెరుగుతాయని, విద్యావంతులకు, సాంకేతిక నైపుణ్యం వున్నవారికి అపారమైన అవకాశాలు వస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసారు. నెల్లూరుజిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధికి రెండు పోర్టులు - కృష్ణపట్నం, రామాయపట్నం దోహదం చేస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలలోనే అత్యంత భారీ పెట్టుబడులను, అదీ కూడా నెల్లూరు జిల్లాకు తీసుకురావడం సంతోషకరమైన విషయమని మంత్రి ఆనం అన్నారు. బిపిసిఎల్ పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహం ఇచ్చిన ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఆనం కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని నక్క మృతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ఆత్మకూరు సమీపంలోని వెంకటరావుపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెంది ఉన్న నక్క.. గుర్తు తెలియని వాహనం తలపై ఢీకొనడంతో నోటిలో రక్తం వస్తూ ఉన్న ఆనవాళ్ళతో రోడ్డు పక్కన పడి మృతి చెంది ఉన్న నక్క ఈమధ్య తాగునీటి కోసం తరచూ.. అడవుల్లోంచి ఆత్మకూరు పట్టణంలోని పొలాల్లోకి వస్తున్న వన్యప్రాణులు.

# ఉపాధి హామీ నిధుల అవినీతిపై జాయింట్ కలెక్టర్ కలిసిన కొప్పాల రఘు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం - 2005, సెక్షన్ 10 ప్రకారం సగటున వ్యక్తికి 100 రోజులు గ్రామంలో ఉపాధి చూపించాలి తద్వారా వలస దారులను అరికట్టి ఆర్థికంగా కొంతమేరా ఆదుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పనులు చేపడుతుంటే కొంతమంది అధికారులు ఎస్సీ/ఎస్టీ సభ్యులు పేర్లు తొలిగించి అగ్రకులాలకు చెందిన వారి పెర్లుపై బోకస్ జాబ్ కార్డులు సృష్టించి వారి పేరుపై బ్యాంకు ఖాతాలు తెరిచి లక్షలాది ప్రభుత్వ నిధులను లబ్ధిదారులకు చేరకుండా దారి మళ్లించి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ గారిని కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు కొంత ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడు తూ.. కలువాయి మండలం, చిన్నగోపవరం గ్రామం పరిధిలోనే ఉపాధి హామీ పనులకు సంబంధించి పంచాయత్ రాజ్, రూరల్ డెవలప్‌సర్ ఆంధ్ర ప్రదేశ్ (ఎన్‌ఆర్‌ఈజీఎస్) చీఫ్ విజిలెన్స్ అధికారి వారు తనిఖీలో రూ.32.87 లక్షల దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఎస్సీ/ ఎస్టీ వర్గాల సభ్యులు కాకుండా బయటి వ్యక్తులు పెర్లుపై 148 బోగస్ జాబ్ కార్డులు ఉన్నాయని గుర్తించి 8మంది అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్, డీడబ్ల్యూఎంఏ వారికి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఆదేశాలు పంపినారని వివరించారు. ఈ విషయమై తవ్వే కొద్దికి 56 లక్షలకు, 160 జాబ్ కార్డులపైనే బోకస్ కార్డులు వెలుగులోకి వస్తున్నాయని తెలిసి కలువాయి ఎంపీడీవో ఇచ్చిన ఫిర్యాదులో 6 మంది సిబ్బందిపై మాత్రమే కలువాయి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేయించి మిగతా ఇద్దరు ఏపీవోలు పేర్లు తొలగించారని వివరించారు. అయితే ఈ బారీ అవినీతి వెనుక పెద్ద తిమింగలలు దాగి ఉన్నాయని, వారిని కాపాడే కుట్రలో బాగంగా జిల్లా అధికారులు ప్రాజెక్ట్ డైరెక్టర్లుతో పాటు ఉపాధి హామీ పథకం విభాగంలో అంబుడ్స మాన్ మేనేజర్ అధికారిని వెంకట రెడ్డి అస్తం ఉందని తెలిపారు. గత ఐదు నెలలు క్రితమే ఉపాధి పనులలో అవినీతి జరిగింగని రెండు దపాలుగా చినగోపవరం గ్రామలో అంబుడ్స మాన్ మేనేజర్ వెంకట రెడ్డి విచారణలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎ.మహేందర్ రెడ్డి ప్రస్తుత ఏ1 ముద్దాయితో పాటు ఇద్దరు ఏపీవోలు ఉన్నట్లు తేలింది. గత సమాచారాన్ని బయటకు రానీయకుండా గత ప్రభుత్వ నాయకుల అండదండలతో రికార్డులను తొక్కేసి తారుమారు చేసినారని ఇందుకు సంబందించి వెంకట రెడ్డి అంబుడ్స మాన్ మేనేజర్ పదవి కాలం గత అక్టోబర్ కి ముగిసిన ఐనప్పటికీ ఈ శాఖలోనే అధికారిగా ఉన్నారంటే ఈ అవినీతి కుంభకోణంలో ఇతను పాత్ర ఉన్నట్లు స్పష్టం అవుతున్నదని వివరించారు. ఈ కేసులో ఏ1 ముద్దాయి ఐన ఫీల్డ్ అసిస్టెంట్ ఎ. మహేందర్ రెడ్డిపై 25 లక్షల మోపి ప్రధాన మైన అధికారులు ఎంపీడీఓలు, ఏపీఓలకు అన్ లైన్ ఫోన్ పే ద్వారా ఎక్కువ డబ్బులు ఏపీఓలకు వేసినట్లు ఆదారలతో సహా జిల్లా అధికారికి, అంబుడ్స మాన్ మేనేజర్ వెంకట రెడ్డికి తెలిపిన వారు ఈ విషయాన్నీ బయటకు రానీయకుండా చేసిన వెంకట రెడ్డిని వెంటనే అంబుడ్స మాన్ మేనేజర్ తొలగించి ఈ స్థానంలో కొత్త అధికారిని నియమించిన యడల మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి అని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర చీఫ్ విజిలెన్స్ అధికారి వారి ఆదేశాలలో వెలుగులోకి ఒక చిన్నగోపవరం గ్రామమే కాదు కలువాయి మండల పరిదిలోయున్న 20 పంచాయితీలలో కూడా బోకస్ జాబ్ కార్డులపై పని దినములపై 2023-24-25 సంవత్సరాల సోషల్ ఆడిట్ జరుపుటకు ఉన్నత స్థాయి అధికారుల కమిటిని ఏర్పాటు చేసి రీ - ఎంక్వయిరీ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవినీతి కుంభకోణంలో తప్పించుకున్న మిగతా దోషులు ఐన ఎం. మురళీధర్ రావు, డి. సుబ్బరాయుడు ఏపీఓలను, గత (ఎంపీడీఓ), మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ అధికారులగా ఉన్న అప్పుజి, దాసరి నారాయణతో పాటు జిల్లా అంబుడ్స మాన్ మేనేజర్ అధికారి వెంకటరెడ్డిపై, ఎస్సీ/ ఎస్టీ పేర్లపై బొకష్ జాబ్ కార్డులు పొందిన అగ్రకులాల వారిని కూడా చేర్చి అందరిపై క్రిమినల్, చీటింగ్ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద సుమోటోగా కేసులు నమోదు చేసి వారి ఆస్తులను ప్రభుత్వం వారికి అటాచ్ చేయవలసినదిగా పిర్యాదులో పేర్కొనడం జరిగిందని తెలిపారు. ఈ విషయమే సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని కేబి లేఅవుట్ లో ఉన్న షెకీనా మినిస్ట్రీస్ చర్చ్, వెస్ట్ చర్చ్ లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఎమ్మెల్యేని చర్చి పాస్టర్స్ దీవించారు. జీసస్ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన కోరారు. అసూయ, ద్వేషాన్ని వీడి ప్రజలు సామరస్యంగా జీవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి నియోజకవర్గం ప్రజలపై జీసస్ ఆశీశ్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నలభైఏళ్ళ రాజకీయ జీవితంలో క్రిస్టియన్ ల పాత్ర ఎనలేనిదని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పాస్టర్ లకు గౌరవ వేతనాన్ని అందించి గౌరవిస్తోందని ఆయన తెలిపారు. ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా చర్చల నిర్మాణం, పునరుద్దరణకు ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు క్రిస్టయన్ ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. కాగా జరూసలేం యాత్రకు వెళ్ళేవారికి ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకురాలు, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, మురళీనాథ్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, చందు, వెంకటేశ్, మునస్వామి, ఆముదాల వెంకటేష్, ఆళ్వార్ మురళీ, వినోద్ రాయల్ , వన్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగార్, జానకి రామ్, శివ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** క్రిస్మస్ వేడుకల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. బుధవారం నగరం లోని స్థానిక దుర్గా నగర్ కాలనీ నందు గల 20వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ కుమార్ నివాసంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గం లోని ప్రజలకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి ప్రేమ దయ కరుణ భావాలు కలిగిన ఏసుక్రీస్తు కృపకు అందరూ పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటిల, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ కార్పొరేటర్ వసంత కుమార్ ఇతర తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# పక్షుల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ



**తడ మేజర్‌న్యూస్:** జనవరి 10 ,11, 12 తేదీల్లో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను సూళ్లూరు పేట ఆర్డీఓ ఈ కిరణ్మయి, జిల్లా టూరిజం అధికారి, నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు బివిపాలెం పులి కాట్ లేక్‌ను, అటకానితిప్ప పక్షుల కేంద్రాన్ని నేలప ట్టు పక్షుల కేంద్రంలో, సూళ్లూరుపేట హైస్కూల్‌ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పక్షుల పండుగ సందర్భంగా సూళ్లూ రుపేట నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి పక్షుల పండుగకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సిఐ పి. మురళీకృష్ణ, తడ ఎస్సై కే కొండప నాయుడు, సూళ్లూరుపేట ఎస్సై వి బ్రహ్మానాయుడు, దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, తడ తహశీల్దార్ శరత్ బాబు,సూళ్లూరుపేట తాసిల్దార్ నరసింహారావు, తడ ఎంపీడీవో ఎన్ విజయకుమార్, అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ,మత్స్యకార శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.



# రాజకీయ దురంధరుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి రాజకీయ దురంధరుడు అని చిత్తూరు జిల్లా బిజెపి అధ్య క్షుడు జగదీశ్వర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం నగరం లోని స్థాని క పిసిఆర్ సర్కిల్ నందు గల గాంధీ విగ్రహ కూడలి నందు బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్య క్షుడు జగదీశ్వర్ నాయుడు విచ్చేశారు. తొలత అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి ఘన నివాళి సమర్పించారు. అనంతరం వంద మంది నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం మీడి యాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పాయ్ దేశ ప్రధానిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ర వాణా వ్యవస్థ, రైలు మార్గాలు, ఎయిర్ లైన్స్‌లో నూతన వరవడిని తీసు కొని వచ్చి దేశంలో పండే పంటలను ఎగుమతి చేసి దేశ ఆర్థిక అభి వృద్ధిని విశేషంగా పెంచడంలో కృషి చేశారన్నారు. నిరుపేదలకు అం తోదయ పథకం ద్వారా 35 కేజీల ఉచిత బియ్యం పంపిణీ చేపట్టా రని, పేదలకు కిలో బియ్యం మూడు రూపాయలకే అందించే పథకా న్ని సైతం వాజ్ పేయి అమలు చేశారన్నారు. దేశ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహా నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి నేటి రాజ కీయ నాయకులకు యువతకు ఆదర్శప్రాయుడన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, మాజీఎంపీ దుర్గా రామకృష్ణ, రామ బద్ర, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బాబు పాల్గొన్నారు.





# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దారి ఏర్పాటు చేయండి : స్థానికుల విజ్ఞప్తి

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ కరువై ఐనందున పూతలపట్టు మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శాశ్వతంగా దారి లేక విద్యార్థిని విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని స్థానికలు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల 1999 సంవత్సరంలో స్థాపించారు. అయితే సంబంధించిన జిల్లా అధికారులు పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి గురించి పట్టించుకోక పోవడం చేత పిచ్చి మొక్కలు నిండి ఉంది ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత దారి సౌకర్యం కల్పించకపోవడం చేత విద్యార్థిని విద్యార్థులు ఇల్లు మధ్యలో కళాశాలకు వెళుతున్నారు దీనితో ఇళ్లల్లో నివాసం ఉన్నవారు ఇల్లు మధ్యలో రావద్దండి అని అభ్యంతరం చేస్తున్నారు అని తెలిసింది ఈ కళాశాలలో సుమారు 120 మంది పైగా విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారు ఈ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న కనీసం దారి కూడా నోచుకోలేని స్థితి ఏర్పడింది అని స్థానికులు వాపోతున్నారు ఈ ప్రభుత్వ కళాశాల ఎక్కడ వేసిన గొంగళి అన్న సందంగా ఉందని కనీసం విద్యార్థులు కూడా జాయిన్ అవ్వడానికి కూడా ఇష్టపడడం లేదని తెలిసింది ఇదివరకే ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల పట్ల అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై చొరవ చేసుకుంటే మరింత అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ప్రైవేటు కళాశాల దీటుగా ప్రతి ఏడాది విద్యార్థిని విద్యార్థులు జాయిన్ చేసుకోవడం కోసం వెళ్లాల్సి ఉంది ప్రిన్సిపల్, లెక్చరర్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేయకపోవడమే, అభివృద్ధికి నోచుకోకపోవడమే నిదర్శనం ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారి సమస్యపై గతంలో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు అనేక వినతి పత్రాలు సమర్పించిన ప్రయోజనం లేకపోయిందని ప్రిన్సిపాల్, లెక్చరర్, విద్యార్థిని, విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దారి కల్పించి అభివృద్ధికి కృషి చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.






# కాణిపాకం ఆలయంలో కొనసాగుతున్న భక్తులు రద్దీ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో బుధవారం వేకుజామునుంచే అయ్యప్ప స్వామి భక్తులు క్యూలైన్లలో కిట కిట లాడుతూ స్వామివారి దర్శనం కోసం బారులు తీరినారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండాఆలయ ఈవో కె.పెంచల కిషోర్ ముందు జాగ్రత్త చేయగా తగు చర్యలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి ఆలయమునకు పోటెత్తుతున్న అయ్యప్పస్వాముల భక్తుల తాకిడి, శబరిమలై తలపిస్తున్న కాణిపాకం,కార్తీక మాసం కావడంతో శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులు వారు ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శనం చేసుకుకొని తరువాత శబరమలై కి వెళ్లడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే ఆలయ పార్కింగ్ ప్రదేశాలు దేవస్థానం పరిసరాల్లో అయ్యప్ప భక్తులతో సందడి వాతావరణం, ఉదయం నుంచి రోడ్లలో బారులు తీరుతున్న భక్తులు, దేవస్థానం వారు అయ్యప్ప భక్తులకు పార్కింగ్ ప్రదేశాల్లో స్నానలు తగిన సౌకర్యాలను ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు.



# ఏపీ కట్వా నెల్లూరు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కట్వా) జిల్లా మహాసభ నెల్లూరులోని డాక్టర్ పోకల రవి డెల్టా హాస్పిటల్ నందు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఫౌండర్ కొల్లా నారాయణ, రాష్ట్ర ఫౌండర్ అధ్యక్షుడు పేరూరు ఫణీంద్ర కుమార్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పోతంశెట్టి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిటాయి వేణుగోపాల్‌లు హాజర య్యారు. రవి డెల్టా చెస్ట్ హాస్పెటల్ ఎండి డాక్టర్ పోకల రవి అతిధిగా హాజరయ్యారు. కట్వా ఆవి ర్భావం, లక్ష్యాలు, గురించి వివరించారు. ఐక్యత తో సాధించలేనిది ఏమీ ఉండదని, నెల్లూరు జిల్లాలో కమతం సుబ్బారావు, పట్టుదల, కార్య దక్షతతో కట్వా బలోపేతం అవుతుందని, ఇంకా పెంచాలి, కాపుల్లో ఐక్యతకు వారధిగా కట్వా నిలవాలని, సామాజిక సేవా అంశాలు, విద్యార్థు లను ప్రోత్సాహించే కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని, కాపులకు మరింత సంఘటిత పరచాలని, మరింత గుర్తింపు పొందేలా సమిష్టి గా కృషి చేయాలని వారు కోరారు. కాపు టీచర్స్ సమయాలు, కట్వా అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామని నాయకులు పాల్గొన్నారు. ఏ సందర్భంగా కట్వా ఆధ్వర్యంలో తండ్రి లేని ఇద్దరు విద్యార్థులకు బెల్లంకొండ నిష్ఠారాణి, భువనేశ్వరం చంద్రిక ఒక్కొక్కరికి 5000 రూపాయలు వంతున విద్య శ్రీనివాసులు ఎమ్మెస్సార్ ఆక్వా వారి సౌజన్యంతో 10000 రూపాయలు అందించారు ఎమ్మెస్సార్‌కి కట్వా నాయకులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు పార్లపల్లి నాగేశ్వరి, కర్రన అరుణ జిల్లెల్ల రమేష్ లని శాలువాలు,




జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఆ తదుపరి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షుడు వడ్లవిష్ణు మోహన్ (సర్వేపల్లి), అధ్యక్షులు దోర్నాల వెంకట రామ్మోహన్ (ఉదయ గిరి), ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి హజరత్తయ్య (కావలి), ఆర్థిక కార్యదర్శి కోట అనిల్ కుమార్ నాయుడు (కోవూరు), సహాధ్యక్షులుగా పార్లపల్లి నాగేశ్వరి (ఆత్మకూరు), సంచుల వెంకటేశ్వర్లు (నెల్లూరు రూరల్), దర్శి వెంకటేశ్వర్లు (సర్వేపల్లి), నల్లకండ్ల మురళీకృష్ణ (నెల్లూరు సిటి), సహకార్య దర్శులుగా ఆకుల పెంచలయ్య (కోవూరు), తంభా అంకయ్య (ఆత్మకూరు), నర్సంశెట్టి శ్రీని వాసులు (ఉదయగిరి), కందుకూరు మహిళా కార్యదర్శి కంటే వెంకటరమణమ్మ (నెల్లూరు సిటీ), జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా శ్రీ పాపిశెట్టి జానకిరామ్ (కావలి), కో చైర్మన్ అడపా సూర్య ప్రకాష్ రావు (ఉదయగిరి), జిల్లా ప్రవేట్ స్కూల్ కమిటీ చైర్మన్ పాపిశెట్టి నరసింహులు( ఆత్మకూరు), అడాప్షన్ కమిటీ చైర్మన్ శ్రీ సింగరాజు మధుసూదనరావు( నెల్లూరు సిటి), కో చైర్మన్ : శ్రీ బండి కొండయ్య(నెల్లూరు రూరల్), నెల్లూరు సిటీ అధ్యక్షుడిగా శెట్టిపల్లి వీర రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా సుమన్, మహిళా కార్యదర్శిగా సూచన లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఆ తదుపరి డాక్టర్ పోకల రవిని కట్వా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది డాక్టర్ పోకల రవి నంద్యాలలో ఏపి కట్వా 580 మార్కులు పైన సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేలు వంతున 30వేలు అందించేందుకు ముందుకు వచ్చారు. వారికి హృదయపూర్వకంగా ఏపీ కాట్వ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి నెల్లూరు జిల్లా తరఫున రాష్ట్రంలో కమిటీ ఆధ్వర్యంలో జరుగు విద్యార్థులకు రెండు లక్షలు ఆర్థికంగా సహకారం అందిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, మండలాల కట్వా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండగ ప్రార్థనలలో ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్ : కందుకూరు పట్టణంలోని 25వ వార్డు ప్రశాంతి నగర్ ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను పాస్టర్లతో కలిసి కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియ జేశారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏసుప్రభు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఇతర నేతలు పాల్గొన్నారు.

హరికృష్ణ జీవీ అండ్ అసోసియేట్స్

## కార్యాలయం ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్ : ఉలవపాడు మండలం భీమవరం గ్రామానికి చెందిన గజపతిరాజు వెంకట చలపతిరావు ఆహ్వానం మేరకు సింగ రాయకొండ నగర పంచాయతీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన హరి కృష్ణ జీవీ అండ్ అసోసియేట్స్ కార్యాలయాను బుధవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ జీవి అండ్ అసోసియేట్స్ వారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుని గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భీమ వరం గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల రవి, పోలుబోయిన శ్రీనివాసులు, వెంకటరామరాజు, విజయ్ కుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజపేయికి ఘన నివాళి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరంలోని, విఆర్సీ సెంటర్ ముత్తుకూరు బస్టాండ్ వద్ద దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు బిజెపి మండల అధ్యక్షుడు చిలకపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో మరపురాని నేత, మహా నాయకుడు అటల్ బిహారీ వాజపేయి జయంతి. ఆయన తన అద్భుతమైన నాయకత్వంతో భారతదేశాన్ని గర్వించే దేశంగా మార్చారనీ, కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా కవి, పాత్రికేయుడిగా కూడా తన ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. భారతీయ కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. చదువుకునే రోజుల్లోనే ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరి, అక్కడి నుంచి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారనీ, అద్భుతమైన వక్తగా ప్రజల మనసులు గెలుచుకున్న ఆయన ప్రత్యర్థి పార్టీలు కూడా అభిమానించేవారన్నారు. అణుపరీక్షలతో భారతదేశ ఖ్యాతిని నిలిపిన నాయకుడు అటల్‌జీ 1998లో రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత, ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తూ అణుపరీక్షలు నిర్వహించి,. అత్యంత గోప్యంగా, విజయవంతంగా చేపట్టిన ఈ అణుపరీక్షలతో భారతదేశం అణ్వాయుధ దేశాల జాబితాలో చోటు దక్కించుకుందన్నారు. ఈ ఘనకార్యంతో భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా గౌరవం పెరిగింది అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి మాట్లాడుతూ కవి, ప్రసంగకర్త, విశిష్ట సేవల చిహ్నం 1977లో విదేశాంగ మంత్రిగా ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించి చరిత్ర సృష్టించారు. ఇది భారతీయ భాషకు గౌరవాన్ని చాటిచెప్పే కీలక ఘట్టమన్నారు. ఆయనకు 1992లో పద్మవిభూషణ్ అవార్డు, 2015లో భారతరత్న అవార్డు,2018 ఆగస్టు 16న, 93 సంవత్సరాల వయసులో ఆయన కన్నుమూశారు. కానీ, ఆయన ఆశయాలు, నాయకత్వం ఎప్పటికీ భారతదేశానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసునూరు సుబ్బారావు, బిజెపి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ఘంటా విజయ్ శ్రీ, కిరణ్, సత్యనారాయణ, అలాగరాజా, హరి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పర్వదిన వేడుకలను క్రైస్తవ సోదరులు వైభవంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణంతోపాటు మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్, గుడినరవ, అప్పసముద్రం, దాసరిపల్లి, కృష్ణంపల్లి, సర్వరాబాదు, ఆర్లపడియ, అయ్యవారిపల్లి, చెరువుపల్లి, పుల్లాయపల్లి, బండగానిపల్లి, మాసాయిపేట, కొండాయపాళెం తదితర గ్రామాల్లోని చర్చిల్లో మంగళవారం రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి క్రీస్తు జన్మదినానికి సూచికంగా కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.




గండిపాళెం చర్చికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ చౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్యలు మిఠాయిలు అంజేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో పాస్టర్లు బైబుల్ సందేశాన్నిచ్చారు. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడంతోపాటు నివాసాల వద్ద స్టార్లను ఏర్పాటు చేశారు. ఉదయగిరి లోని తెలుగు బాప్టిస్ చర్చిలో చర్చి నిర్వాహకులు పేదలకు దుప్పట్లు పంచి పెట్టారు.